# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము

నెం. E3/122( 01 )/2026 -DPTO-NDLనంద్యాల, తేది. 31-03-2026.

## టెండరు ప్రకటన

నంద్యాల జిల్లా నందు గల డిపోలలో ఈ క్రింద తెలియపరచిన వివిధ కాంట్రాక్టు పనులను అవుట్సోర్సింగ్ (OUTSOURCING) ప్రాతిపదికన చేపట్టుటకు అనుభవం, ఆసక్తి గల P.F.కోడ్ కలిగిన కాంట్రాక్టర్లు, మానవ వనరుల ఏజెన్సీ/సంస్థలు, సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్స్ నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. పని వివరములు ఈ దిగువ తెలుపబడినవి. నెల వారి కాంట్రాక్టు విలువ నందు, నోటిఫికేషన్ నం. పిడి.-46/2025, తేది. 18-11-2025 ప్రకారం, కనీస వేతనములు/పి.యఫ్,/ఈ.డి.యల్.ఐ.యఫ్/ఈ.యస్.ఐ. మరియు 7% ప్రాఫిట్ మార్జిన్ తో కలిపి ఇవ్వబడినది.

### 1, బస్ స్టేషన్లలో గ్రౌండ్ బుకింగ్ ద్వారా ప్రయాణికులకు టికెట్ల జారీ చేయుట- (జిల్లావారి కాంట్రాక్టు)

| క్రమ సంఖ్య | డిపోమరియు రూట్ | బస్స్టేషన్ | పని వారల సంఖ్య | ధరావత్తు(EMD) రూ॥ | టెండరు దరఖాస్తు ధర రూ॥ |
|---|---|---|---|---|---|
| 1 | నంద్యాల డిపో (నంద్యాల – కర్నూలు రూట్ ) | నంద్యాల | 3 | 2 ,00,000/- | 885-00 |
| | | పాణ్యం | 2 | | |
| | | కర్నూలు | 8 | | |
| | | మొత్తం పని వారలసంఖ్య | 13 | | |

పైన తెలిపిన బస్ స్టేషన్లలో, గ్రౌండ్ బుకింగ్ ద్వారా ప్రయాణికులకు టికెట్లు జారీ చేయు పనులు నిర్వహించుట కొరకు, ఈ టెండరుకు సంబంధించి టెండరు దారులు,ఒక టికెట్కు, ఎవరైతే అతి తక్కువ కమిషన్ పై ( మినిమమ్ రేట్ కంటే ) , పని చేయుటకు అంగీకరిస్తారో వారిని టెండరు కమిటి వారి చర్చలకు లోబడి ఎన్నిక చేయబడును.ఎన్నిక కాబడిన టెండర్ దారుడు కేటాయించిన డిపో/బస్ స్టేషన్ నందు, సర్వీసు బయలు దేరినప్పటి నుండి, బస్సు పట్టణములో చివరి స్టేజ్ వరకు (town outskirts stage) టికెట్లు జారీ చేయుటకు outsourcing పని వారలను పైన తెలిపిన విధముగా నియమించవలెను . కాంట్రాక్టు కాల పరిమితి రెండు సంవత్సరములు కలదు. పనితనమును బట్టి, అగ్రిమెంట్ కాల పరిమితి మరిఒక సంవత్సరము పొడిగించబడును. ఇతర నియమ నిబంధనలు టెండరు ఫారము నందు పొందుపరుచబడినవి. కాంట్రాక్టు కు సంభందించిన విధి విధానాలు దిగువన తెలుపబడినవి.

- ఒక టికెట్టు పై కమిషన్ రూ. 2.60 లేదా దాని కంటే ఎక్కువ కోట్ చేయవలెను మినిమం కమీషన్రూ. 2.60 కంటే తక్కువ కోట్ చేసిన టెండరు దరఖాస్తులు తిరస్కరించబడును.
- మినిమమ్ రేటు మీద తక్కువ కమిషన్ రేటు కోట్ చేసిన టెండరుదారుడిని టెండర్ కమిటీ వారి చర్చలకు లోబడి ఎంపిక చేయబడును.
- టెండరుదారులు సమానమైన కమీషన్ రేటు ప్రతిపాదించినట్లయితే, టెండరు కమిటీ వారిచే,టెండరు దారుని ఎంపిక లాటరీ ద్వారా నిర్ణయించబడును.
- టెండరు దారుడు తప్పని సరిగా పిఎఫ్&ఇ.యస్.ఐ కోడ్ కలిగి ఉండవలెను. పిఎఫ్&

ఇ.యస్.ఐ కోడ్ లేని దరఖాస్తులు తిరస్కరించబడును.

- ఎన్నిక కాబడిన టెండర్ దారుడు సంస్థ నిర్ణయించిన విలువ ప్రకారం, సెక్యూరిటి డిపాజిట్ నిర్ణీత సమయములో చెల్లించవలెను. సెక్యూరిటి డిపాజిట్ పై ఎలాంటి వడ్డీ లేదు.
- అగ్రిమెంట్ కాల పరిమితి అయిన పిదప, సెక్యూరిటి డిపాజిట్ తిరిగి చెల్లించబడును.
- బస్ టికెట్లు జారీ చేయు కేంద్రములు / బస్ స్టాపులలో, టెండరుదారుడు పైన తెలిపినట్లుగా, పనివారలను షిఫ్ట్ టైమింగ్స్ ప్రకారం నియమించవలెను.
- టెండర్ దారుడు నియమించిన పనివారలు కనీసంssc (10th class )/తత్సమానమైన విద్యార్హత కలిగి ఉండవలెను.
- ప్రతి రోజు, ఉదయం మొదటి సర్వీసు 05.00 నుండి రాత్రి చివరి సర్వీసు 09.00 వరకు టికెట్లు జారి చేయవలెను. సంభందిత అధికారులు, అవసరమైన మేరకు షిఫ్ట్ సమయములలో మార్పులు చేర్పులు చేయవచ్చు .
- సంస్థ నిర్ణయించిన చార్జీల ప్రకారము మాత్రమే టికెట్లు అమ్మవలెను. డ్యూటి ముగిసిన వెంటనేటికెట్లు అమ్మగా వచ్చిన మొత్తము ధనము మరియు e-pos machine (టికెట్లు ఇచ్చు మెషిన్) లను సంభందిత డిపో నందు అదే రోజు జమ చేయవలెను.
- నంద్యాల బస్ స్టేషన్ నుండి పొగాకు కంపెని జంక్షన్/చౌరస్తా వరకు బస్సులో టికెట్లు జారి చేయుచు వెళ్లి ప్రయాణికులకు టికెట్లు ఇవ్వడము పూర్తి అయిన తరువాత టికెట్/రిపోర్ట్ ప్రింట్ డ్రైవర్ గారికి ఇవ్వవలెను.
- అలాగే, కర్నూలు నందు నంద్యాల చెక్ పోస్ట్ వరకు నంద్యాల డిపో బస్సులకు సంభందించి బస్సులో టికెట్లు జారి చేయుచు వెళ్లి ప్రయాణికులకు టికెట్లు ఇవ్వడము పూర్తి అయిన తరువాత టికెట్/రిపోర్ట్ ప్రింట్ డ్రైవర్ గారికి ఇవ్వవలెను.
- టికెట్లు ఇచ్చుటకు సెంటరు/బస్ స్టేషన్ వద్ద తగిన వసతి కాంట్రాక్టు దారుడే ఏర్పాటు చేసుకోవలెను.
- అవసరము బట్టి టికెట్లు జారీ చేయుసర్వీసుల సంఖ్య తగ్గించుటకు/ పెంచుటకుసంబంధిత డిపో మేనేజర్లకు అధికారము కలదు.

- APSRTC వారు e-pos machine (టికెట్లు ఇచ్చు మెషిన్)లను ఇచ్చెదరు. దీని భద్రత పై కాంట్రాక్టు దారుడు జాగ్రత్త వహించవలెను. e -pos మెషిన్ పోగొట్టిన యెడల లేదా damage చేసిన యెడలదానికి సంభందించిన ఖర్చు టెండర్ దారుని నుండి వసూలు చేయబడును .
- టెండర్ దారునికి ఏ విధమైన ఉప ఏజెన్సి ఇచ్చుటకు గాని, వేరే ఏజెంట్లను నియమించుటకు గాని అధికారము లేదు.
- సంస్థకు చెందిన బస్సులు తప్ప ఇతర ప్రైవేటు బస్సులకు మరియు ఏ విధమైన వాహనములకు టికెట్లు ఇచ్చుటకు గాని, ఏజెంట్లుగా వ్యవహరించుటకు అధికారము లేదు. అట్లు చేసిన యెడల, కాంట్రాక్టు దారుని
- ఏజెన్సి రద్దు చేయుటకు మరియు పూర్తి సెక్యూరిటి డిపాజిట్ ను జప్తు చేయుటకు, సంస్థకు అధికారము కలదు.
- ప్రయాణికులు తమ పిర్యాదు/సలహాలను ఇచ్చుటకు, కాంట్రాక్టు దారుడు ఒక పుస్తకమును అందుబాటులో వుంచవలెను. సదరు పుస్తకమును తనిఖీ చేయు అధికారము సంస్థ అధికారికి కలదు.
- కాంట్రాక్టు దారుడు పనివారలకు గుర్తింపు కొరకు యూనీఫార్మ్ గా ఖాకి కలర్ షర్ట్ మరియు ప్యాంట్ ఇవ్వవలెను .

  కాంట్రాక్టు దారుడు నియమించిన పనివారలకు మరియు ESI సొమ్మును నిభందనల ప్రకారము చెల్లించవలెను . మరియు కార్మికుల చట్టబద్దమైన నియమ నిభందనలు ( Labour Laws) తు . చ తప్పక పాటించవలెను .
- కాంట్రాక్టు దారుడు తన పనికి సంభందించి ఏ విధమైన సమాచారమును, సంస్థ అధికారులు అడిగిన వెంటనే ఇవ్వవలెను.
- బస్సు సర్వీసు టైమింగ్ కు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్ణీత సమయమునకు బస్సు టికెట్స్ జారీ చెయ్యవలయును.
- ఈ క్రింది సందర్భములలో అగ్రిమెంట్ కండిషన్లు ఉల్లంఘించినట్లుగా భావించి, ఏజెన్సి రద్దు చేసి పూర్తి సెక్యూరిటి డిపాజిట్ ను జప్తు చేయుటకు సంస్థకు అధికారము కలదు.

  (A)బస్ టికెట్లు జారీ చేయు కేంద్రములు/బస్ స్టాపులలో, టెండరుదారుడు తగినంత మంది పని వారలను షిఫ్ట్ టైమింగ్స్ ప్రకారం ఏర్పాటు చేయని యెడల.

  (B)దొంగ టికెట్లు అమ్మిన యెడల/ ఖాళీ పేపర్ ను టికెట్ గా ఇచ్చిన యెడల / చెల్లని టిక్కెట్లు ఇచ్చినయెడల.

  (C) టికెట్ విలువ కన్నా అధికముగా ప్రయాణికుల నుండి డబ్బు వసూలు చేసిన యెడల,

  (D) టికెట్ విలువ కన్నా, తక్కువ టికెట్ కొట్టిన యెడల.

  (E) ఒక సారి ఇచ్చిన టిక్కెట్లు మరలా వేరే వారికి ఇచ్చుట (reissue )

  (F) రోజు వారి టికెట్లు అమ్మగా వచ్చిన పైకమును, సంభందిత డిపోలలో ఏ రోజు కా రోజు జమ చేయని యెడల,

  (G) సరైన చిల్లరను ప్రయాణికులకు వాపసు ఇవ్వని యెడల.

  (H)మహిళలకు ఇవ్వవలసిన zero fare ticket పురుషులకు ఇచ్చిన యెడల.

(I) బస్సులో మహిళా ప్రయాణికులు లేకుండానే zero fare ticket ఇచ్చిన యెడల.

(J) ప్రయాణికుల పట్ల అమర్యాదగా/దురుసుగా ప్రవర్తించిన యెడల/ప్రయాణికుల నుండి ఏవైనా ఫిర్యాదులు వచ్చిన యెడల.

(K) సంస్థ ప్రతిష్టకు భంగము కలిగించే విధముగా కాంట్రాక్టు దారుడు/అతని పని వారలు ప్రవర్తించిన యెడల.

( L)e -pos మెషిన్ పోగొట్టిన యెడల / damage చేసిన యెడల .

## 2. బస్ స్టేషన్ ఆవరణ మరియు ప్లాట్ ఫారములు ఊడ్చుట మరియు శుభ్రపరచుట

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ | కావలసిన పనివారాల సంఖ్య (unskilled) | కాంట్రాక్టు విలువ | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|---|
| 1 | నంద్యాల | 17 | 2,61,868/- | 1,00,000/- | 885-00 |

పైన తెలుపబడిన బస్సు స్టేషన్ ఆవరణ మరియు బస్సు స్టేషన్ ప్లాట్ ఫారంలు ఊడ్చి శుభ్రపరుచు విధులు నిర్వహించుట మొదలగు వాటికి సంబంధించి, టెండర్లులో పేర్కొనిన విధంగా టెండరు దారుడు పనివారలను ఏర్పాటు చేయవలెను. ఈ టెండరులకు సంబంధించి టెండర్ల ఎంపికకు ఒక వేళ, సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్లు ఒకరి కన్నా ఎక్కువ మంది సమానమైన రుసుము ప్రతిపాదించి ఉంటే, టెండరు ఎంపిక లాటరి ద్వారా నిర్ణయించబడును. బస్సు స్టేషన్ స్వీపింగ్ కాంట్రాక్టు పొందిన వ్యక్తి 3 నెలల remunerationను సెక్యూరిటీ డిపాజిట్ గా సంస్థకు చెల్లించవలెను. కాంట్రాక్టు కాల పరిమితి రెండు సంవత్సరములు కలదు. పనితనమును బట్టి, అగ్రిమెంట్ కాల పరిమితి మరి ఒక సంవత్సరము పొడిగించబడును. ఇతర నియమ నిబంధనలు టెండరు ఫారము నందు పొందుపరుచబడినవి.

## 3. O.P.R.S. (Online Passengers Reservation System inside Bus Stations)

| క్రమ సంఖ్య | డిపో | బస్ స్టేషన్–OPRS కౌంటర్ | ధరావత్తు(EMD) | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|
| 1. | కోయిలకుంట్ల | కోయిలకుంట్ల | 20 ,000-00 | 885-00 |
| 2. | డోన్ | డోన్ | 2,000-00 | 885-00 |
| 3. | నందికోట్కూరు | నందికోట్కూరు | 2,000-00 | 885-00 |

పైన తెలుపబడిన బస్ స్టేషన్ల యందు OPRS కౌంటర్ నిర్వహించుటకు ఖాళీ స్థలము చూపబడును మరియు సంస్థకు చెల్లించే అద్దె (Licence Fee) ఎవరు ఎక్కువగా చెల్లించుదురో, వారిని టెండరు కమిటివారి చర్చలకు లోబడి ఎన్నిక చేయబడును. కాంట్రాక్టు కాల పరిమితి రెండు సంవత్సరములు కలదు. పనితనమును బట్టి, అగ్రిమెంట్ కాల పరిమితి మరి ఒక సంవత్సరము పొడిగించబడును. ఇతర నియమ నిబంధనలు టెండరు షెడ్యూల్ నందు తెలియజేయబడినవి.

4. డిపోలలోHSD oil topup పనులకు,శ్రామిక్ (Asst.Mechanics)లను ఏర్పాటు చేయుట (డిపోల వారీగా టెండర్ )

| క్రమసంఖ్య | డిపో | పనివార ల సంఖ్య (Unskilled for HSD oil topup works) | కాంట్రాక్టు విలువ | ధరావత్తు(EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|---|
| 1 | ఆళ్లగడ్డ | 2 | 30808.00 | 20000.00 | 885.00 |
| 2 | ఆత్మకూరు(k ) | 2 | 30808.00 | 20000.00 | 885.00 |
| 3 | బనగానపల్లె | 2 | 30808.00 | 20000.00 | 885.00 |
| 4 | డోన్ | 2 | 30808.00 | 20000.00 | 885.00 |
| 5 | కోయిలకుంట్ల | 2 | 30808.00 | 20000.00 | 885.00 |
| 6 | నందికొట్కూరు | 2 | 30808.00 | 20000.00 | 885.00 |
| 7 | నంద్యాల | 3 | 46212.00 | 30000.00 | 885.00 |
| మొత్తం పనివారల సంఖ్య | | 15 | 231060.00 | | |

ఎంపిక చేయబడిన టెండర్ దారుడు పైన తెలిపిన డిపోలలో సూచించిన విధముగా శ్రామిక్ (Asst.Mechanics)లను ఏర్పాటు చేయవలెను. సంస్థ అవసరాల దృష్ట్యా, కావలసిన సిబ్బంది సంఖ్య పెరగవచ్చును లేక తగ్గవచ్చును.
కాంట్రాక్టు పొందిన వ్యక్తి ఒక నెల remuneration ను సెక్యూరిటీ డిపాజిట్గా సంస్థకు చెల్లించవలెను.
డిపోల వారీగా కేటాయించబడు ఈ టెండరునకు సంబంధించి ఈ క్రింది అంశములకు లోబడి టెండరు ప్రక్రియవుండును.

**I.శ్రామిక్కులు తప్పని సరిగా ఈ క్రింది పనులు చేపట్టవలసి వుండును.**

i) డిపోలో RTC మరియు HIREబస్సులకు డీజల్ ఆయిల్ మరియు వాటికి సంబంధించిన వివరములను రోజు వారీగా కంప్యూటరు నందు నమోదు చేయుట , duty ఎక్కినపుడు మరియు డ్యూటి ముగించిన తర్వాత Diesel stock వివరములు DCOils గారికి తెలియజేయుట .

ii ) గ్యారేజ్ సూపర్వైజర్ ఇచ్చిన స్లిప్ ప్రకారము మెకానిక్ లకు లూబ్ ఆయిల్ ఇచ్చుట . వాటికి సంబంధించిన వివరములను రోజు వారీగా కంప్యూటరు నందు నమోదు చేయుట, duty ఎక్కినపుడు మరియు డ్యూటి ముగించిన తర్వాత లూబ్ ఆయిల్స్ stock వివరములు [illegible] Oils గారికి తెలియజేయుట .

iii) డే ఎండ్ ముగిసిన వెంటనే లాగ్ షీట్ చలానా జనరేట్ చేయుట, (లాగ్ షీట్ చలానా విధులు చేయు వ్యక్తికి, డిపో సిస్టమ్ సూపర్వైజర్ ద్వారా కంపుటర్ పరిజ్ఞానము నందు తగు శిక్షణ యిప్పించబడును)

iv) ఇంద్ర బస్సులకు మరియు స్టార్ లైనర్ బస్సులకు సీట్ కవర్లు/బెడ్ షీట్స్ ఇచ్చుట మరియు తీసుకొనుట వాటికి సంబంధిచిన record maintain చేయుట .

v) DGT లో ఆయిల్ డ్రమ్ముల లోడింగ్ మరియు అన్ లోడింగ్ చేయునప్పుడు DC(Oils) గారికి సహకరించుట.

vi ) డిపో షిఫ్ట్ సూపర్వైజర్/డిపో మేనేజరు ద్వారాకేటాయించబడు ఇతర పనులు చేపట్టుట.

II. ఎంపిక కాబడిన టెండర్ దారుడు నియమించు పనివారలకు ఈ క్రింది అర్హతలు ఉండవలెను .

i) SSC ఉత్తీర్ణత.

ii) తప్పనిసరిగా 18 సంవత్సరము లేక ఆ పైన మరియు 50 సంవత్సరముల లోపు వయస్సు కలిగి వుండవలెను. ఎలాంటి క్రిమినల్ రికార్డు/పోలీసు కేసులు వుండరాదు.

III) టెండరు దారుడు తప్పని సరిగా పిఎఫ్&ఇ.యస్.ఐ కోడ్ కలిగి ఉండవలెను. పిఎఫ్& ఇ.యస్.ఐ కోడ్ లేని దరఖాస్తులు తిరస్కరించబడును ఇతర నియమ నిబంధనలు టెండరుఫారము నందు పొందుపరుచబడినవి. టెండరుదారులు సమానమైన రెమ్యూనరేషన్ ప్రతిపాదించినట్లయితే, టెండరు కమిటీ వారిచే,టెండరు దారుని ఎంపిక లాటరీ ద్వారా నిర్ణయించబడును.

## 5. నంద్యాల జిల్లాలో, బస్ స్టేషన్ల యందు, పిల్లర్ బోర్డులకు తగిలించబడిన ACP CladdedPillars ద్వారా, ప్రకటనలను ఏజెంట్ ఖర్చుతో, ప్రదర్శించుట కొరకు, 3 సంవత్సరముల కాల పరిమితికి, జిల్లావారి కాంట్రాక్టు.

| క్రమ సంఖ్య | డిపో | బస్ స్టేషన్ | పిల్లర్ల సంఖ్య | ధరావత్తు(EMD) రూ. | టెండరు దరఖాస్తు ధరరూ. |
|---|---|---|---|---|---|
| 1. | ఆత్మకూరు (k) | శ్రీశైలం | 7 | Rs.25,000/- | Rs. 885/- |
| 2. | నంద్యాల | నంద్యాల | 24 | | |

పైన తెలుపబడిన బస్ స్టేషన్ల యందు పిల్లర్ బోర్డులకు తగిలించబడిన ACP Cladded Pillars ద్వారా, ప్రకటనలను ఏజెంట్ ఖర్చుతో. ప్రదర్శించుట కొరకు,సంస్థకు చెల్లించే అద్దె ( Monthly Licence Fee) ఎవరు ఎక్కువగా చెల్లించుదురో, వారిని టెండరు కమిటీవారి చర్చలకు లోబడి ఎన్నిక చేయబడును.గెలుపొందినటెండరుదారుడు, సెక్యూరిటీ డిపాజిట్ ( 6 నెలల నెలసరి లైసెన్స్ ఫీ) చెల్లించవలెను. ఇతర నియమ నిబంధనలు టెండరు షెడ్యూల్ నందు తెలియజేయబడినవి.

# షరతులు

1. పైన తెలిపిన పనులకు విడివిడిగా టెండర్లు సమర్పించవలెను.
2. టెండరు దారులు తప్పని సరిగా పిఎఫ్&ఇ.యస్.ఐ కోడ్ కలిగి ఉండవలెను. పిఎఫ్&ఇ.యస్.ఐ కోడ్ లేని దరఖాస్తులు తిరస్కరించబడును.
3. పైన తెలుపబడిన పనులను సంస్థ నియమనిబంధనల మేరకు తెలిపిన విధముగా చేయవలెను.
4. నియమ నిబంధనలతో కూడిన టెండరు ఫారములను ఆయా డిపో మేనేజరు వారి కార్యాలయములలో, పైన తెలిపిన మొత్తములను చెల్లించి,**తేది.01.04.2026 నుండి తేది. 21.04.2026** వరకు, అన్ని పనిదినములలో ఉదయము 10.30 నుండి సాయంత్రము 05.00 గంటల వరకు పొందవచ్చును.
5. అన్ని విధముల పూర్తి చేసిన సీల్డ్ టెండరు ఫారములను జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, నంద్యాల నందు ఉంచబడిన టెండరు బాక్స్ నందు **తేది.22.04.2026,** మధ్యహ్నాం 2 గంటలలోపు వేయాలి. టెండరుదారుల సీల్డ్ టెండర్లను అదే రోజు అనగా **తేది.22.04.2026 (బుధవారము)**, మధ్యహ్నాం 3 గంటలకు టెండరుదారుల సమక్షమున తెరువబడును.
6. **టెండరుదారులు ప్రకటించబడిన సమానమైన రెమ్యూనరేషన్ [illegible], ప్రతిపాదించినట్లయితే, టెండరు కమిటివారిచే, టెండరు ఎంపికను లాటరీ ద్వారా నిర్ణయించబడును.**
7. పైన తెలిపిన పనుల వివరములు ఇతర సమాచారము కొరకు టెండరు ఫారము వేయుటకు ముందుగా, సంబంధిత డిపో మేనేజర్ వారిని సంప్ర దించగలరు.
8. ఎ.పి.యస్.ఆర్.టి.సి./APPTD ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు టెండర్లలో పాల్గొనుటకు అనర్హులు.
9. కాంట్రాక్టు పొందిన టెండరుదారులు తప్పనిసరిగా, వారి పనివారలకు, రూ.10,00,000/- (పది లక్షలకు తగ్గకుండా) పనులు మొదలు పెట్టుటకు ముందుగానే, ప్రమాద భీమ చేయించవలెను.
10. టెండరు పాతములు ఎవరి పేరు మీద తీసుకొంటే వారి పేరుతోనే టెండర్లు వేయవలెను. లేనిచో ధరావత్తు సొమ్ము రద్దు చేసి టెండర్లు తిరస్కరించబడును.
11. పై టెండరు/టెండర్లనును ఎలాంటి కారణము తెలుపకనే/ఏ విధమైన సంజాయిషీ ఇవ్వవలసిన అవసరము లేకుండగా, టెండర్లు వేయుటకు మరియు రద్దు చేయుటకు, జిల్లా టెండరు కమిటి/డి.పి.టి.వో. వారికి అధికారము కలదు. దీని పై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరములకు తావు లేదు.

**జిల్లా ప్రజా రవాణా అధికారి,**

**నంద్యాల**